# షిరిడి సాయిబాబా జీవితం మానవత్వం, సేవాభావం, సమానత్వానికి ప్రతీక

## - సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి - శత ప్రశ్న శరసంధానం గ్రంథ ఆవిష్కరణ





**విశ్వంభర, భువనగిరి ప్రతినిధి:** సాయిబాబా జీవితం మానవత్వం, సేవ -భావం, సమానత్వానికి ప్రతీకఅని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు.షిర్డీ సాయిబాబాపై ఇటీవల కాలంలో పలువురు వ్యక్తులు చేస్తున్న వివిధ ఆరోపణలకు స్పష్టతనిస్తూ, ప్రామాణిక ఆధారాలతో సిద్ధగురు రమణానంద మహర్షి రచించిన "శత ప్రశ్న శరసంధానం" గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు.నాగిరెడ్డిపల్లిలోని రమణే శ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించారు. షిర్డీ సాయిబాబా జీవితం, బోధనలు, ఆధ్యాత్మిక పరంపరపై వస్తున్న సందేహాలు, విమర్శలు, ఆరోపణలకు సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. "శత ప్రశ్న శరసంధానం" పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని సిద్ధగురు రమణానంద మహర్షి మొత్తం 11 భాషల్లో రచించగా భక్తుల్లో నెలకొన్న అనేక సందేహాలకు చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రామాణిక ఆధారాలతో సమగ్ర వివరణ ఇవ్వడమే ఈ గ్రంథం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ షిర్డీ సాయి దేవాలయాల నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి మందిరాల ప్రతినిధులు మాట్లాడుతూ, సాయిబాబాపై అసత్య ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయప డ్డారు. రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సాయి బాబా ఐక్య వేదిక అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ,ప్రధాన కార్యదర్శి పీవీ ప్రసాద్,కోశాధికారి గుండా మల్లయ్య, మైనంపాటి ప్రసాద్, శ్రీ అనిల్ కుమార్, సాయి వాహిని, శ్యామ్, వీడియల సంజయ్ కుమార్,విజయ లక్ష్మీ సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

